

సంక్షేమ పథకాలు వివరిస్తూ: సెకండ్‌బజార్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జి. లాస్యనందిత



దుస్తులు కుడుతూ: కుమ్మరిగూడలో బట్టలు కుడుతూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. లాస్యనందిత

# బీఆర్ఎస్‌తోనే..ప్రజలకు భరోసా

**మూడో సారి కూడా కేసీఆరే సీఎం ● మోండా డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లాస్య నందిత**

మారేడ్‌పల్లి, అక్టోబర్ 28: రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని...మూడో సారి కూడా రాష్ట్రానికి సీఎంగా కేసీఆర్ సార్ అవుతారన్నారు. శుక్రవారం మోండా డివిజన్ లో స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభ్యర్థి జి. లాస్య నందిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని సెకండ్‌బజార్, చాపలబావి, కుమ్మరిగూడ, శివాజినగర్, కొనేరు వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ..సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని అభ్యర్థి లాస్య నందిత ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి జి. లాస్యనందిత మాట్లాడుతూ....బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వెంట ప్రజలంతా నడువాలన్నారు. అభివృద్ధిని కాంక్షించే వారందరూ కారు గుర్తుకు ఓటు వేసి వేయలన్నారు. రాష్ట్రానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసింది ఏం లేదన్నారు. రూ. 400 లకే సిలిండర్, మహిళలకు బీమా, సన్న బియ్యం, పింఛన్ల పెంపు, రైతు బంధు పెంపు వంటి పథకాలను బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చారని ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాల మాయ మాటలను నమ్మిమోసపోవద్దని సూచించారు. కంటోన్మెంట్ అభివృద్ధి కుటుంపడకుండా... ఇదే జోరు కొనసాగాలంటే తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల హరికృష్ణ, జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్. నాయకులు నివేదిత తో పాటు నేతలు అజయ్, శేఖర్ ముదిరాజ్ , చిన్నా, నారాయణ, భాస్కర్ ముదిరాజ్, అనిత, సువర్ణ, అశోక్ ముదిరాజ్, సురేష్, క్రిస్టఫర్, జోడి బ్రదర్స్, ఒడెల సత్యనారాయణ, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహం: సెకండ్‌బజార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా డప్పు కొడుతున్న అభ్యర్థి జి. లాస్య నందిత

## అమ్మా గుర్తుపట్టావా..!

**సాయన్న బిడ్డ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా**



మోండా డివిజన్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 28: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. గత పదిహేను రోజులుగా నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర నిర్వహిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతుంది. దీంట్లో భాగంగా శనివారం మోండా డివిజన్‌లోని సెకండ్ బజార్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ ప్రచారంలో భాగంగా ఓ ఇంటి వద్దకు రాగానే ఓ వృద్ధురాలు కనిపించింది. స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, మరో నేత సదానంద్‌గౌడ్‌లు ఆ వృద్ధురాలితో మాట్లాడుతూ అమ్మా...గుర్తుపట్టావా....మన సాయన్న బిడ్డ లాస్యనందిత ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని చెప్పారు. ఆయ్యా సాయన్న బిడ్డనా....బాగున్నావా అమ్మా...ఎందుకు ఎండకు తిరుగుతున్నావు...నాన్న పేరు, సీఎం కేసీఆర్ మంచి పనులే నిన్ను గెలిపిస్తాయి అంటూ చెప్పుకొచ్చింది. మా ఆశీస్సులు ఎప్పుడూ మీకు ఉంటాయి బిడ్డా....కారు గుర్తుకే ఓటు వేస్తాం అన్నది. బరువెక్కిన గుండెతో ఆ వృద్ధురాలి వద్ద లాస్యనందిత ఆశీర్వాదం తీసుకుని ముందుకు సాగారు.



మోండా డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి జి. లాస్య నందిత



చాపలబావి ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి జి. లాస్య నందితకు బొట్టు పెడుతున్న స్థానిక మహిళ



కుమ్మరిగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న అభ్యర్థి జి. లాస్యనందిత



నాలాబజార్‌లో అభ్యర్థి జి. లాస్యనందితను శాలువాతో సత్కరిస్తున్న స్థానిక మహిళ



మరమ్మతులు: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి పెద్ద కమేళాలో బస్తీవాసులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి నివారణకు బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పవర్‌బోర్‌వెల్ పనులకు శనివారం మరమ్మతులు చేపట్టారు.
–బొల్లారం,అక్టోబర్ 28



శివాజీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి జి. లాస్యనందిత



కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. లాస్యనందిత..

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

గోల్నాక : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకుళ్లేలా కృషి చేయాలని కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం చెన్నారెడ్డినగర్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన డివిజన్ సమావేశంలో పై విధంగా మాట్లాడారు.